


# తోడు

## మన్నిడి శ్యామలారాణి



"అక్కా! నిన్ను చూసుకోడానికి సాయంకాలం పెళ్లివారు వస్తున్నారట, నాన్నగారు అమ్మతో చెబుతున్నారు" అంది సంతోషం నిండిన మొఖంతో చెల్లెలు లలిత.


లలిత మొఖంలో నిండుకున్న సంతోషాన్ని పోగొట్టడం ఇష్టంలేక వస్తున్న కోపాన్ని బలవంతంగా ఆపుకొని, "సరేలే నువ్వెళ్లి చదువుకో, అన్నట్లు లెఖ్ఖలేవో అర్థం కాలేదు అని ఇందాక అన్నావు కదూ? పుస్తకాలు పట్టుకొని రా" అంది విజయ.

"అబ్బబ్బ!...ఏమిటి అక్కా!..పెళ్లివారు వస్తున్నారంటే లెక్కలు చెబుతాను అంటున్నావ్!, పెధవలెక్కలు! అక్కా ఈరోజు ఏ చీర కట్టుకుంటావ్? మొన్న పెళ్లివారు వచ్చినప్పుడు రెడ్‌చీర కట్టుకున్నావ్? అంతకు ముందు గ్రీన్ శారీ కదూ కట్టుకున్నావ్? గ్రీన్ శారీకి ముందు .ఏమో నాకు గుర్తులేదు అక్కా మరి ఇప్పుడు ఏ చీర కట్టుకుంటావ్" అంది లలిత

లలిత మాటలు వింటుంటే విజయకు ఎక్కడ్లేని కోపం వచ్చింది "ఏదో ఒక చీర కట్టుకుంటాను గాని ముందు వెళ్లి లెక్కల బుక్ తెచ్చుకో అసలు ఆల్‌జీబ్రా లెక్కలు ఎన్నిసార్లు చెప్పాను ఎంత చెప్పినా తప్పులే చేస్తున్నావ్? పెద్ద పెద్ద కబుర్లు చెప్పడం కాదు. ముందు చదువులో చూపించు నీ తెలివి తేటలు" కోపంగా అంది విజయ.

"ఏమిటక్కా అలా చిరాకుపడతావ్?" ఎంత ఆలోచించి చేసినా పెధవ లెక్కలు తప్పు అవుతున్నాయ్! అయినా ఆల్‌జీబ్రా-గుండె గాభరా! అయినా ఎంచక్కా పెళ్లివారు వస్తున్న రోజున గుండె గాభరా లెక్కలు ఎందుకు? అమ్మ నాన్న గారితో ఏం చెబుతుందో తెలుసా? బందరు స్వీట్సు, కొమ్మ అరటిపళ్లు . . . ."

"లలితా! నోరుమూసుకొని వెళ్లి బుక్స్ తెచ్చుకో! పెద్ద ఆరిందాలా కబుర్లు!" అంది విజయ.




బుంగ మూతి పెట్టి మొఖం మాడ్చుకొని అక్కడనుంచి లోపలికి వెళ్లిపోయింది లలిత

పెళ్లిచూపులు జరిగి నాలుగు రోజులయినా కాలేదు అప్పుడే మళ్లీ సాయంకాలం



పెళ్ళి చూపులా? ఈ నెలలో ఇలా పెళ్ళి-చూపులు నాలుగోసారి. ఇలా ఎన్నాళ్ళు తను వచ్చిన ప్రతివారి ఎదుట పిండిబొమ్మలా సిగ్గు శరం రెండు వదిలి కూర్చోవడం! ఆడపిల్లగా పుట్టినందుకు మనసుని ఎంత ఖూనీ చేసినా ముక్కూమొఖం తెలియని పెళ్ళివాళ్ళ ఎదుట ఎన్నిసార్లు కూర్చోవడం? కట్నాలు -కానుకలు ఆడపెళ్ళివారు ఎంత ఇస్తారో ముందుగా తెలిసినా పెళ్ళిచూపులకు వచ్చి లేనిపోని హంగామా చేస్తున్న ఈనాటి యువకులని ఏమనాలి? మొన్నటికి మొన్న బ్యాంక్‌లో క్యాషియర్ చేస్తున్న సంబంధం వచ్చింది. ఆ సంబంధం వాళ్ళకి, కట్నం- కానుకలు ఎంత ఇవ్వగలరో అన్నీ నాన్నగారు వివరించి, అవన్నీ నచ్చితేనే పెళ్ళిచూపులకు రండీ అన్నారట. అలాగే అవన్నీ ముఖ్యంకాదు. ముందు అమ్మాయి నచ్చాలి అని ఘరానా దొంగల్లా ప్రవేశించి..... పెళ్ళిచూపులయినాక మరీ మొండిపట్టు పడితే ఎలాగండి మరో పదివేలు ఇవ్వండి ఎలాగో సరిపెట్టుకుంటాను అన్నాడు ఆ పెద్దమనిషి. ముందే చెప్పానుకదండీ అంతకన్నా ఎక్కువ ఇవ్వలేము. నా స్థితిగతులు అటువంటివి అని నాన్నగారు అంటే కస్సున లేచాడు పెళ్ళికొడుకు తండ్రి.

"బాగుందండి వరస! ఆడపిల్లల పెళ్ళిళ్ళు కావడం మహాకష్టంగా వున్న ఈ కాలంలో బ్యాంక్‌లో క్యాషియర్ చేస్తున్న కుర్రాడికి మీరు చెప్పినంత కట్నమే ఇస్తానంటె లాభం లేదండి. క్యాషియర్ ఉద్యోగం అంటే మాటలనుకున్నారా?" అన్నాడు మీసాలు మెలివేస్తూ పెళ్ళికొడుకు తండ్రి

ఏదో బ్యాంక్‌లో క్యాష్ అంతా కొడుకు స్వంతమే అన్నట్లు మాట్లాడుతున్న ఆ పెళ్ళికొడుకు తండ్రి వంక ఆశ్చర్యంగా చూసింది విజయ

అమ్మకానికి పశువుని సంతలో నిలబెడితే, యజమాని నుండి క్రొత్త మనిషి దగ్గరకు వెళ్ళడానికి పశువైనా తల ఇటు అటు ఆడించి మొరాయిస్తుంది ఏమో కాని. తండ్రి తనని ఎదురుగుండా బేరంపెడుతున్నా చలనంలేని రాతిబొమ్మలా కూర్చున్న క్యాషియరు పెళ్ళికొడుకుని చూస్తుంటే జాలి అనిపించింది విజయకు.

"మీరు నన్ను అపార్థం చేసుకున్నారు, ఇంకా మరో బాధ్యత నామీద ఉంది....ఒక్క అమ్మాయితో నా బాధ్యత తీర్చుకుంటే ఎలాగండి" అన్నారు రెండు చేతులు నొక్కుకుంటూ ప్రసాదరావుగారు.

ప్రసాదరావుగారి మాటలకు విసురుగా కుర్చీలోంచి లేచిపోయిన పెళ్ళికొడుకు తండ్రి వైపు బేలగా చూస్తున్న తండ్రిని చూస్తుంటే ఎక్కడలేని కోపం వచ్చింది విజయకు.

"నా స్థితిగతులు...నేను ఇవ్వవలసిన కట్నకానుకలు, అన్నీ చెప్పినా ఏ మొఖం పెట్టుకొని నా గుమ్మం ఎక్కి, మళ్ళా బేరాలాడుతున్నావ్? పీకలదాక తిని .ఇంత హంగామాచేసి వెళ్ళే అధికారం నీకెవరిచ్చారు" అని నాన్నగారు అడిగితే ఎంత బాగుండును అనిపించింది విజయకు. ఇలా మనసులో ఆవేదనని ఆడపిల్ల తల్లిదండ్రులు అడగాలంటే ఇంకా ఎన్ని దశాబ్దాలు పడుతుందో?




"అమ్మా విజయా! ఈ సారికి నా పట్టుచీర కట్టుకోమ్మా! పాతచీర అయినా .. ఈచీర చాలాశుభం కలది. ఈ చీర కట్టుకుంటేనే మీ నాన్నగారు మా వాళ్ళని ఏం గొంతెమ్మ కోరికలు కోరకుండా పెళ్ళి-చేసుకున్నారు," చివరి మాటలంటున్నప్పుడు వనజమ్మగారు సిగ్గో. బాధో తెలియదన్నట్లు తలదించుకున్నారు.

ఒక్క నిమిషం తల్లివైపు ప్రేమగా చూసింది.

"అది చీర గొప్పతనం కాదమ్మా నిన్ను పెళ్ళిచేసుకున్న నాన్నగారి వ్యక్తిత్వంగొప్పదమ్మా" అంది.

"అక్కా! ఇదిగో తెచ్చాము ఆల్‌జీబ్రా-బుక్! వెధవ లెక్కలు! ఆల్‌జీబ్రా. .గుండెగాభరా అన్నారు అందుకే" అంది భయంగా కళ్ళుపెట్టి.

"నోరుముయ్యవే అర్థం అయితే ఎంత ఈజీనో తెలుసా?" అంది విజయ

"ఇప్పుడు లెక్కలేమిటమ్మా! ఒక ప్రక్క పెళ్ళి వారు వస్తుంటే తొందరగా ఈ చీరకట్టుకొని తయారు అవ్వు మీ నాన్నగారు బజారు నుండి స్వీట్సు తెచ్చారో లేదో" అంటూ హడావిడి పడిపోతూ వెళ్ళిపోయింది వనజమ్మ

చేతుల్లోకి చీర తీసుకుంది విజయ చీర కట్టుకొని మరల పెళ్ళి చూపులకు తయారు కావాలంటే గుండె గాభరాగా ఉంది.లలిత అంటున్నట్లు ఆల్‌జీబ్రా గుండెగాభరా కాదు..పెళ్ళిచూపులంటేనే గుండె గాభరా ప్రతి ఆడపిల్లకు. ఆ బాధ అనుభవిస్తున్న తనకి తెలుసు.

"అమ్మా విజయా! పెళ్ళివారు వచ్చారు రా అమ్మా" అంది వనజమ్మ.

అదురుతున్న గుండెలతో హాలులోనికి అడుగుపెట్టింది విజయ.

పెళ్ళికొడుకు శ్రీనివాసరావు, తండ్రి వెంకట్రావు కుర్చీలో కూర్చొని ఉన్నారు.

"మా అమ్మాయి విజయ. బి.కామ్ సెకండు క్లాసులో ప్యాసయింది. చాలా తెలివైనది. చేతి పనులు, కుట్లు అల్లికలు చాలా బాగ కుడుతుంది. గొప్పలు చెప్పకుంటున్నాను అని అనుకుంటారు ఏమో కాని, మా అమ్మాయి చాలసార్లు కుట్లుల పోటీల్లో అనేక సంస్థల నుండి ప్రధమ బహుమతులు గెలుచుకుంది" అన్నారు సంతోషంగా ప్రసాద్‌రావుగారు.

"ఓహో! కుట్టులేనా, మా ఆవిడకు వచ్చండి. కాని ఏం ప్రయోజనం? పెళ్ళయినాక ఒక్క జాకెట్టు కుట్టించుకోవడం కోసం రిక్షాకి నాలుగు రూపాయలు ఖర్చు చేసి టైలర్‌కి ఇస్తుంది" ఇవన్నీ ఇప్పటి సరదాలే అని తండ్రి సంతోషంగా చెప్పిన విషయాన్ని తేలిగ్గా తీసిపారేస్తున్న వెంకట్రావు చాలా తెలివైన వాడు అనిపించింది విజయకు.

"అన్నట్లు అబ్బాయిని అమ్మాయి, అమ్మాయిని అబ్బాయి చూసుకున్నారు, ఇక ముహూర్తాలు పెట్టుకోవడమే, అన్నట్లు చెప్పడం మరిచానండి... ఏ మాటయినా నాకు మొఖం మీద చెప్పడం అలవాటు మరేం అనుకోకండి. మీరు కట్నాలు-కానుకలు

## తోడు

గురించి లోగడ చెప్పారు కదూ? నేను అందుకు అంగీకరించాను కూడా. కాని అనుకోకుండా ఈ మధ్య మా వాడికి ఉద్యోగం చేస్తున్న అమ్మాయి నెలకి 1000 రు.లు సంపాదిస్తున్న సంబంధం వచ్చింది ఈ మండుతున్న రోజుల్లో నన్ను అడిగితే భార్య భర్త లిద్దరూ ఉద్యోగాలు చేసుకుంటేనే మంచిదనిపిస్తుంది ఫ్!... ఎంత బంగారం లాంటి సంబంధం అయినా ఇక్కడకు వచ్చినాక ప్రస్తావించకూడదు మీరు లోగడ ఇస్తానన్న 30 వేలకి మరో 10 వేలు కలిపి ఇయ్యండి. ఏదో అబ్బాయికి నచ్చచెప్పి తీసుకువచ్చాను లెండి అన్నట్లు ముహూర్తాలు వచ్చే నెలలో ఉన్నాయండి" అన్నాడు వెంకట్రావు.

ఏం మాట్లాడాలో తెలియదన్నట్లు ఒక్క నిమిషం బట్టతల మీద చేత్తో గోక్కున్నారు ప్రసాదరావుగారు.

ప్రసాదరావుగారు మాట్లాడకపోవడం చూసి వెంకట్రావుగారికి ఎక్కడలేని హుషారు వచ్చింది.

"నిజం చెప్పాలంటే ప్రసాదరావుగారు మావాడిది చాల మంచి మనసండి. ఒక ప్రక్క ఉద్యోగం చేసే అమ్మాయిని చేసుకోవాలని ఉన్నా నేను చెప్పిన మాటకి ఎదురు చెప్పకుండా వచ్చాడు" అని కొడుకు ఏదో పెద్ద ఘనకార్యం చేసినట్లు కొడుకు వైపు మెచ్చుకోలుగా చూసుకుంటున్న వెంకట్రావు గారిని చూస్తుంటే విజయ మనసులో పెనుతుఫాను చెలరేగింది

"వెంకట్రావుగారూ! మీరు ...మీరు ఇలా మాట్లాడతారని కలలో కూడా ఊహించలేదండి నేను ఇవ్వవలసిన కట్నకానుకలు చెప్పి వచ్చితేనే అమ్మాయిని చూసుకోవడానికి రండి అని చెప్పాను. మీరు ఇప్పుడు ఇంకోలా మాట్లాడుతున్నారు." బాధగా అన్నారు ప్రసాదరావుగారు.

"ఏమిటండీ మీరు అంటున్నది? మరీ నన్ను విష్టూరంగా మాట్లాడుతున్నారు. ఒక ప్రక్క ఉద్యోగం చేస్తున్న బంగారం లాంటి సంబంధం వస్తున్నా....."

"మరో ప్రక్క మీరు ఈ సంబంధానికి రావడం ఏం బాగుండలేదండి. క్షమించండి. నేను మాట్లాడడం మీ అందరికి వింతగాను, ఆశ్చర్యంగాను.. తెగించిన ఆడపిల్లగానూ కనిపించవచ్చు. ఉద్యోగం చేసుకుంటున్న అమ్మాయినో, ఉద్యోగం చేయని అమ్మాయినో, ఎవరిని చేసుకోవాలో నిర్ణయానికి రాకుండా నిముషానికో రేటు మారుస్తూ కాలక్షేపానికి సినిమాకి వెళ్లినట్లు ఇలా పెళ్లి-చూపులకు వెళ్లకండి.

ఉన్నఫళంగా పదివేలు ఎక్కువ కట్నం తెమ్మంటే నిస్సహాయుడైన ఆడపిల్లల తండ్రి ఎక్కడ నుండి తేగలడు చెప్పండి అంత వరకు ఎందుకు? మీ కిస్తామన్న 30 వేలు కట్నం ఇవ్వకుండా 20 వేలలో మాకో పెళ్లికొడుకు చౌకగా దొరుకుతున్నాడు అని చెబితే మీరు 30 వేల కట్నం తీసుకోకుండా 20 వేలు కట్నంకి ఒప్పుకుంటారా? ఊహు ... అన్నీ ఒకవైపు నుండే కదండీ?" ఆవేశంగా అంది విజయ.

"మై గాడ్! ఇంకా కళ్లు తెల్లబెట్టి చూస్తారేమిటి నాన్నగారూ? మిమ్ములను, అమ్మను నిమిషాల మీద రోడ్డుమీదకు, నన్ను వంటింటిలోకి నెట్టేట్టు ఉంది. రండి పోదాం" అని వెటకారంగా విజయవైపు చూస్తూ అడుగులు వేసాడు పెళ్లికొడుకు.

"బాగ చెప్పావురా ' ఈ కాలం ఆడపిల్లలు బొత్తిగా భయం భక్తి లేకుండా తయారు అయ్యారు" అని రయ్‌మని వీధిలోకి


నూతన యవ్వనం పొందండి! సంతానవంతులుకండి
చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!



వాస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత అంగము చిన్నదగుట అవసర కాలమందు అసంతృప్తి దాంపత్య సుఖం లేక పోవుట సంతానము లేకపోవుట ఉబ్బసం సొరియాసిస్ పొదలు పరద తెలుపు (బొల్లి) నలుపు ఎరుపు మచ్చలు రసిపుండ్లు ఎఖసంబంధమైనవ్యాధులు స్త్రీల మూలశంకలు స్త్రీలకుసుమ వ్యాధులు బ్లడ్‌ప్రషర్ పక్షవాతము మేహపొడలు సమస్త దీర్ఘ వ్యాధులకు చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారాకూడ చికిత్స కలదు

ప్రతినెల క్యాంపులు –

**ప్రతినెల క్యాంపులు:**

రాజమండ్రి 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మంవద్ద
కాకినాడ 2,17 తేదీలలో "వీనస్ AC లాడ్జి" కల్పనాటాకీస్ఎదుట
భీమవరం 3,18 తేదీలలో "షణ్ముఖ లాడ్జి"
ఒంగోలు 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" AC, బస్టాండ్ దగ్గర
ఖమ్మం 25 వ తేదీ "హోటల్ కిన్నెర" AC, బస్‌స్టాండ్ దగ్గర

Note ప్రతికేంద్రంలో ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు

SHAH.

# డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521301 * ఫోన్స్: 2522 & 2540.



చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి

# ఉచిత వైద్యసలహాలు

ఆయుర్వేద రంగంలో విశేష అనుభవంగల వైద్యవిద్వాన్, ఆయుర్వేద భిషక్ శ్రీ ద్విభాష్యం కాశీ విశ్వనాథం సన్స్ వారు మీ ఆరోగ్య సమస్యలకు ఆంధ్ర సచిత్రవార పత్రిక ద్వారా వ్యక్తిగత సలహాలు యిచ్చెదరు. మీ సమస్యలను క్లుప్తంగా కార్డు/ఇన్‌లాండ్ లెటర్ ద్వారా ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి వ్రాయండి

పేరు . . . . . . . . .

వయస్సు . . . . . . . . . . . . . . . .

వ్యాధి వివరములు. . . . . . . . . . .

చిరునామా . . . . . . . . . . . .

. . . . . . . . . . . .

. . . . . . . . . . . .

అడుగులు వేశాడు వెంకట్రావు

అనుకోని హఠాత్తు సంఘటనకు తెల్లబోయిన ప్రసాద రావుగారు "ఎంతపని చేసావమ్మా" అని కూతురువైపు చూసి, "ఏమండోయ్ వెంకట్రావుగారు" అని కుర్చీలోంచి లేచి వీధి వైపు నడవబోయారు.

"నాన్నగారూ ! మీరు వాళ్లని పిలవకండి. వాళ్లు...వాళ్లు ఎవరిని చేసుకోవాలో ఇంకా నిర్ణయానికి రాని అమాయకులు. ఈ ఒక్క సంబంధంతో వాళ్లు ఆగిపోతారనుకుంటున్నారా ? ఇంకా ఎంతమంది మీ లాంటి తండ్రులను బాధపెట్టాలో" అని అక్కడ నుండి తన గదిలోకి వెళ్లిపోయింది విజయ.

"ఏమండీ ! ఇదేమిటండి దించిన తల ఎత్తకుండా కూర్చునే విజయ ఇలా పెళ్లివారికి ఎదురుతిరిగి మాట్లాడింది ఈ విషయంగాని ఎవరికైన తెలిస్తే ఇంకేమైనా ఉందా ?" బాధగా అన్నారు వనజమ్మగారు.

"అలా విజయ మాట్లాడడం సబబుగానే అనిపిస్తుందోయ్! ఎందుకనుకున్నావ్ ? అన్నిటికి ఒప్పుకొని వచ్చిన వాళ్ల మాటలు చూడు ఇంకెక్కడ ఇలా మాట్లాడి మనలాంటి తల్లిదండ్రులను బాధపెట్టరు." అన్నారు ప్రసాదరావుగారు.

** ** ** **

కాలం దొర్లుతుంది

"అమ్మా ! విజయ ! ఈ రోజు స్కూలుకి శెలవు పెట్టమ్మ" అన్నారు ప్రసాదరావుగారు

"ఎందుకు నాన్నగారూ" అంది విజయ.

"ఎందుకేమిటి ఈ రోజు నిన్ను చూసుకోవడానికి పెళ్లివారు వస్తున్నారు. అబ్బాయికి ఈ ఊరిలోనే ఉద్యోగం నువ్వానెలకి రు 1000లు సంపాదిస్తున్నావ్ ? భగవంతుని దయవలన ఈ సంబంధం కుదిరిపోతే మాకు అంతకన్నా కావలసినదేముంది" అన్నారు సంతోషంగా వనజమ్మగారు.

"అబ్బబ్బ ఏమిలేనిది ఏమిటమ్మా" అంది కాస్త చిరాకుగానే విజయ

"ఏమిలేకపోవడం ఏమిటమ్మా నెలకి 1000 రూపాయలు సంపాదిస్తున్నావ్ ! వాళ్లు కోరిన కట్నకానుకలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం ! ఇంకా ఈ సంబంధం ఎందుకు కుదరదమ్మా" అన్నారు వనజమ్మగారు

"సరేలేవోయ్ ! అమ్మాయిని స్కూలుకి వెళ్లి పర్మిషను పెట్టుకొని రానియ్! వెళ్లమ్మా" అన్నారు ప్రసాదరావుగారు

స్కూలుకి వెళుతుందేగాని విజయ మనసు మనసులోలేదు పెళ్లిచూపుల్లో పెళ్లివారికి ఎదురుతిరిగింది గడుసుపిల్ల అని ముద్ర పడడంతో సంవత్సరం వరకు వచ్చిన సంబంధాలన్నీ వెనక్కి వెళ్లిపోయాయి, హాయిగా అనిపించింది ప్రాణం. కాని ఈరోజు మళ్లా పెళ్లిచూపులంటుంది అమ్మ. ప్చ్ !.. ఆడపిల్లగా పుట్టినందుకు మెడలో తాడు పడేవరకు పెళ్లిచూపులు తప్పవులా వుంది. ఆలోచనలతోనే స్కూలు చేరుకుంది.

** ** ** **

విజయ స్కూలు నుండి వచ్చేటప్పటికి పెళ్లివారితో ఇల్లు హడావిడిగా ఉంది

వనజమ్మగారు వీధి గుమ్మందగ్గర నిలబడి విజయ కోసం ఎదురుచూస్తున్నారు.

"రా అమ్మా ! త్వరగావెళ్లి ముఖం కడుక్కువిరా మధ్యాహ్నం మూడుగంటలకు వస్తాం అన్నవాళ్లు ముందుగా వచ్చేసారు" అన్నారు

"ఎలాగు వాళ్లు వచ్చేసారు ఇప్పుడు ముఖం కడుక్కొని తయారుకావడం ఎందుకులే అమ్మా" అని బ్యాగ్ టేబిల్‌మీద పెట్టి పెళ్లివారి ఎదురుగా వెళ్లి నమస్కారంపెట్టి కూర్చుంది.

"చూసారండి ప్రసాదరావుగారు, ఉద్యోగం చేస్తున్న ఆడవాళ్లతో ఇదే ఇబ్బంది సపోజ్ రేపు పెళ్లి అయ్యాకే అనుకోండి ఇలా ఆవిడ లేటుగా ఏ కారణంచేతనో వస్తుంది, అంతవరకు ఆవిడకోసం మా వాడు పడిగాపులు కాస్తూ ఆవిడ ఎప్పుడు వచ్చి కాఫీ ఇస్తుందా అని ఎదురుచూడాలి. అంతేకాదు పిల్లలు పుట్టాక ఎంత పని ఉంటుందో మీకు తెలుసు, ఆవిడ చక్కగా ఉద్యోగంకి పోతే పిల్లలు పని అంతా ఇక మా ముసలివాళ్ల మీద పడుతుంది. జీతంమాట దేవుడెరుగు మా పని అయి పోతుంది ఇంతకీ నేచెప్పేది ఏమిటంటే ఉద్యోగం చేసే పిల్లకన్నా ఉద్యోగంచేయని పిల్ల అయితేనే మా వాడు, మేము సుఖపడేది" ఏదో గొప్పగా ఉపన్యాసం ఇచ్చినట్లు పెద్దపెట్టున నవ్వుతూ అన్నాడు పెళ్లికొడుకు తండ్రి.

"కరక్టుగా చెప్పావు నాన్న. గాని ఒక్క విషయం చెప్పడం మరచిపోయావు. ఉద్యోగం చేసే అమ్మాయిలు భర్త మాట వినరు, అంతేకాదు ఆఫీసు నుండి ఆలస్యంగా ఇంటికి రావడం ...ఇలా చాలా చేస్తారు.అలాంటి పనులు నాకు నచ్చవని చెప్పండి. ముందుగా మాట్లాడుకోవడం మంచిది" అన్నాడు నవ్వుతూ పెళ్లికొడుకు.

"నువ్వొక పిచ్చాడివిరా అబ్బాయి ఇంకా చాలా వేషాలు వేస్తారు. జీతం చీరలక్రింద . ఇలా చాలా ఖర్చులు చేస్తారు. ఏమైన అడిగితే నా సంపాదన .నా యిష్టం అని, అదీ ఇదీ కాకపోతే ఈ నెల జీతం మావాళ్లకి ఇచ్చాను.వాళ్ల పరిస్థితి బాగోలేదు, ఏం మీ అబ్బాయి జీతం మీ చేతికి ఇవ్వడంలేదా అలాగే నేను ఇచ్చాను, మగవాడితో ఆడది అన్ని రంగాల్లో సమానం అని వాదించే ఆడపిల్లలు బయలుదేరారు...అబ్బబ్బ ఇలాచెప్పా లంటే చాల గొడవ్వలున్నాయి. ఉద్యోగస్తురాలిని

## ది గ్రేట్ లారెన్స్



ప్రముఖ హాలీవుడ్ నటుడు లార్డ్ ఒలీవియర్ యిటీవల తమ 82వ యేట కన్ను మూసాడు బ్రిటిష్ రంగస్థల నటుడిగా పేరొందిన ఒలీవియర్– లారెన్స్ ఒలీవియర్‌గా ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల ప్రశంసలకు పాత్రుడయ్యాడు.

రంగస్థలం మీద ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలన్న దృష్టితో 1963లో ఇంగ్లండ్‌లో ప్రతిష్ఠాకరమైన నేషనల్ థియేటర్‌ను నెలకొల్పి 'షేక్స్‌పియర్ నాటకానికి మంచి ప్రాచుర్యం కలుగజేసిన గొప్ప నటుడ్ని ప్రపంచం కోల్పోయింది

1926లోనే నట జీవితాన్ని ప్రారంభించిన ఒలీవియర్ హాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నాడు కాని అంతగా పేరు సంపాదించలేక పోయాడు. 1939లో "ఉదరింగ్ హైట్స్". 1940లో "రెబెక్కా చిత్రాలు ఒలీవియర్‌ను తారాపథానికి తీసుకు వెళ్ళాయి

1945లో 'హెన్రీ– వి' అనే చిత్రాన్ని నిర్మించి అందులో ఒక పాత్ర కూడా ధరించాడు. ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని సాధించటమే కాకుండా, ఆస్కార్ ప్రత్యేక బహుమతిని అందుకున్నది. తర్వాత ఆయన నిర్మించిన "హామ్లెట్ చిత్రం కూడా విజయం సాధించి రెండు ఆస్కార్ అవార్డులను సంపాదించింది 1957లో "ది ప్రిన్స్ అండ్ ది షోగర్ల్"లో మార్లిన్ మన్రోతో ఒలీవియర్ నటించాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, యిద్దరు కుమార్తెలు వున్నారు.

ఇంతటి గొప్ప నటుడ్ని స్మరించుకోవటమే మనం ఆయనకు అర్పించే గొప్ప నివాళి అవుతుంది కదూ!

-తిలక్

చేసుకునేముందు ఇవన్నీ మాట్లాడుకోవాలండి ప్రసాదరావుగారు" అన్నాడు పెళ్లికొడుకు తండ్రి

"అయ్యయ్యో ! ఎంతమాటండి, మా అమ్మాయి అటువంటిది కాదండి స్కూలులో పరీక్షలు జరుగుతున్నాయ్, అదీగాక ఈ రోజు పెళ్లిచూపులకు వస్తున్నట్లు వ్రాసిన ఉత్తరం నిన్న సాయంకాలం అందింది అందుకని ప్రొద్దున్న వెళ్లింది స్కూలుకి ప్రొద్దున్న పరీక్షలు ఉన్నాయట అవికాగానే పర్మిషన్ పెట్టి వస్తానంది మీరు ఇంకా మూడు గంటలకు వస్తారుకదా అని సరే అన్నాను మా అమ్మాయి చాల వినయం గల పిల్ల" అన్నారు ప్రసాదరావుగారు

"బాగున్నాయండి మీ మాటలు కాకిపిల్లకాకికి అనే సామెత ఉండనే ఉంది అదీగాక మీరు నిన్న నాతో ఏమన్నారు ముప్పయివేలు కట్నం, ఏవో లాంఛనాలు జరుపుతాను అంతకన్నా ఇవ్వలేను అన్నారు ఇంకా చిన్న అమ్మాయి బాధ్యత ఉంది దాని కాళ్ల మీద అది నిలబడాలని మీ బాధలు చెప్పుకున్నారు మీరు కోపం తెచ్చుకోనంటే ఒక మాట, పెళ్లయినాక మా అమ్మాయి జీతం బ్యాంక్‌లో వేసింది ఒక పదివేలు ఇవ్వండనో ఇలాంటివి చేస్తే మేము ఒప్పుకోము అన్నట్లు మధ్యవర్తి నాతో చెప్పాడు క్రిందటి సంవత్సరమే ముప్ఫయివేలు ఇస్తాం అన్నారట, ఒక సంవత్సరం అంటే పన్నెండు నెలలు గడిచాయి, అమ్మాయి సంవత్సరం నుండి ఉద్యోగం చేస్తుంది, మీరింకా ఆ కట్నమే ఇస్తాను అనడం బావుండలేదు నలభై వేలు ఇస్తే ఈ నిముషంలో పసుపుకుంకం పెట్టేస్తాను ఏమంటావురా అబ్బాయి" అన్నాడు పెళ్లికొడుకు తండ్రి

వాళ్లమాటలు విని ప్రసాదరావుగారు, వనజమ్మగారు నీరుగారిపోయారు

"మీ ఇష్టమే నా ఇష్టం నాన్న" అన్నాడు పెళ్లికొడుకు

"మీ తండ్రికొడుకుల ఇష్టం కమ్‌బాయిండ్‌గా చూపిస్తే అంగీకరించటానికి నేనేం చలనంలేని బొమ్మను కాను మిష్టర్ మీరు నెలకి ఎంత సంపాదిస్తున్నారు" సూటిగా కాళికలా చూస్తూ అడిగింది విజయ

"వెయ్యిరూపాయలు" అన్నాడు గుటకలు మింగుతూ విజయ వైపు ఆశ్చర్యంగా చూస్తూ పెళ్లికొడుకు

"మీరాడబ్బు ఏంచేస్తున్నారు ? ఎవరి చేతికిస్తున్నారు" అంది.

"ఆ .నేనా ఆ డబ్బు మా నాన్న చేతికిస్తున్నాను" అన్నాడు మరింత ఆశ్చర్యపోతూ

"మీ నాన్న చేతికా ఎందుకు" అంది

"ఏమిటమ్మాయ్ మగరాయుడిలా ఆ ప్రశ్నలు. మా ఆవిడకు ఎప్పటినుంచో కాసుల పేరు వేసుకోవాలని ఉంది బ్యాంక్‌లో వేసి పోగుచేస్తున్నాను అయినా మంచి చెడు లేకుండా ఏమిటా పెంకి తనం ఇదిగో ఇప్పుడే చెబుతున్నాను. నీ తీరు చూస్తుంటే భయంగా ఉంది. రేప్రొద్దున్న మాకోడలివి అయ్యావు అనుకో నువ్వుకూడ జీతం నా చేతికివ్వలసిందే అర్థమయిందా ?" అన్నారు.

"అర్థంకాలేదు కాని నా జీతం నేనే బ్యాంక్‌లో వేస్తాను" అంది

"అమ్మా విజయా ! " అన్నారు ఖంగారుగా ప్రసాదరావుగారు

"మీరు ఉండండి నాన్న " అంది విజయ

"నువ్వు బ్యాంక్‌లో వేయడం దేనికమ్మాయ్ ! " అన్నారు కంగారుగా

"దేనికో చెబుతాను అలా ఖంగారుపడిపోకండి మా అమ్మకి ఎప్పటినుంచో వడ్డాణం చేయించుకోవాలని ఉంది అర్థమయిందా ?" అంది కోపంగా

"అయ్యబాబోయ్ ! ఒరేయ్ ! ఇంకా అలా గుడ్లుతెల్లబెట్టి చూస్తావేమిటిరా ? రణపెంకిలా ఉంది నడువ్" అన్నారు కంగారుగా కుర్చీలోంచి లేచి పెళ్లికొడుకు తండ్రి

క్షణంలో తండ్రికొడుకులిద్దరూ వీధిలోకి నడిచారు

"ఏమిటమ్మా బేరాలు? వంకాయలే! కిలో ఆరురూపాయలు అంటే ఆశ్చర్య పోతున్నారేమిటమ్మా? క్రిందటి సంవత్సరం మూడు రూపాయలు అయితే ఈ ఏడాది రేట్లు పెరగకూడదని రూలు ఉందా ? మీ కిష్టమైతే తీసుకోండి లేకపోతే లేదు" అని కూరగాయల మనిషి ప్రక్కింటి కామాక్షమ్మగారితో అంది


గుమ్మంవరకు వెళ్లిన కామాక్షమ్మగారు కూరగాయల మనిషి అన్నమాటలకు ఏదో అర్థమయిన దానిలా నిర్లిప్తంగా నవ్వుకున్నారు

"అమ్మా విజయా ! వాళ్ల తీరు చూస్తుంటే నాకు చాలా బాధ అనిపించింది కాని, రేప్రొద్దున్న మేము ఉన్నా లేకపోయినా నీకు ఒక తోడు అంటూ ఉండాలి కదమ్మా"అన్నారు ప్రసాదరావుగారు.

"ఛ్ఛీ ! మీరు ఎంత అమాయకులు నాన్నగారు ? నాకు తోడు ఉండాలంటారా? ఇందాక వచ్చాడు ఆ పెళ్లికొడుకు నాకు తోడుగా ఉండటానికి వచ్చాడంటారా ? లేక అతను సంపాదించి బ్యాంక్‌లో వేస్తున్న డబ్బుకి నా జీతం తోడై పెరుగుతుందని వచ్చాడంటారా? అసలు వాళ్లు వచ్చింది నన్ను చూసుకోడానికి కాదు నాన్నగారు - నేను సంపాదించే డబ్బు మీద మీకు గాని నాకుగాని ఎటువంటి హక్కులు లేవని ఇలా కొన్ని షరతులు చెప్పడానికి తండ్రికొడుకులు వచ్చారు "

"అమ్మా ! విజయా ! ఇక నువ్వేం వాళ్లగురించి ఆలోచించవద్దు అమ్మా ! కాస్సేపువెళ్లి రెస్టు తీసుకో, వనజ అమ్మాయికి వేడి కాఫీ పెట్టి ఇవ్వు" అన్నారు ప్రసాదరావుగారు

రాత్రికి ఇంట్లో వండటానికి కాయగూరలేంలేవు, వంకాయలు తీసుకోమంటారా ? కే జి ఆరురూపాయలు,చాల హెచ్చుధర



చెబుతుంది, అన్నారు వనజమ్మగారు.

"ధర పెచ్చు అయినా పరవాలేదే పిచ్చి-మొహం, పుచ్చిపోయాయి ఏం బాగుంటుంది కూర, ముందు అమ్మాయికి కాఫీ ఇవ్వు" అన్నారు.

భర్తవైపు క్షణకాలం చూసి, ఏదో అర్థమైనదానిలా "అలాగే ...ఒక్కనిమిషంలో తెస్తాను" అని వంటగదిలోకి దారితీశారు.

** ** ** **

వరండాలో కూర్చోని పత్రిక తిరగవేస్తున్నారు ప్రసాదరావు గారు. వనజమ్మగారు చేటలో బియ్యం పోసుకొని ఏరుతున్నారు.

"నాన్నగారూ! గుడ్ న్యూస్ ఇటు చూడండి నాకు ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ బ్యాంక్‌లో లోన్ సేన్‌క్షన్ అయింది షోరూమ్ కూడ కుదిరిపోయింది ఇక షాపు ఓపెన్ చేయడమే తరువాయి మరి నా పెళ్ళి కోసం అదే నాకు తోడు తీసుకురావడం కోసం దాచిన డబ్బు డ్రా చేసి ఇవ్వండి నాన్నగారు ఇంతకీ బిజినెస్ ఏమిటనుకున్నారు నాన్నగారు? స్త్రీల గృహోపకరణాలకు కావలసినసామానులు, డెకరేటివ్ ఆర్టికల్స్! ఈ సంస్థ మేనేజిమెంటుకి నా స్నేహితులు కొందరిని నియమించాను నాన్నగారు" అంది సంతోషం నిండిన ముఖంతో విజయ

"అమ్మా! విజయా! ఏమిటమ్మా నువ్వంటున్నది? షాపు పెడుతున్నావా? నీకు పెళ్ళిచేసి అత్తవారి ఇంటికి పంపడం నా ధర్మం అమ్మా!" అన్నారు బాధగా విజయ ఇచ్చిన కాగితాలు చూస్తూ ప్రసాదరావుగారు

"ఏమిటేనువ్వంటున్నది? నీ పెళ్లి చేసి, కొన్నాళ్ళలో ఏదో లలిత పెళ్ళికూడా చేస్తే మేము ఏమైనా పరవాలేదు రోజులు బాగుండలేదు రేప్రొద్దున్న అకస్మాత్తుగా మేము ఏమైనా అయ్యాం అనుకో నీకు తోడు నీడ ఎవరుంటారే? ఎన్ని చెప్పు ఆడదానికి కట్టుకున్నవాడే తోడు!" అన్నారు వనజమ్మగారు బాధగా

కోపంతో రయ్‌మని లేచింది విజయ

"ఎవరమ్మా తోడు! అన్నీ ఒప్పుకొని వచ్చి నన్ను ఎదురుగా పెట్టుకొని కాయగూరల బేరంలా ఆడుతుంటే, మగవాడినన్న అహంకారంతో కాలు మీదకాలు వేసుకొని ఊపుతూ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్న సంస్కారం లేని పెళ్లికొడుకుల్నా నాకు తోడు తీసుకురావాలి అనుకుంటున్నావ్? అటువంటి వాళ్ళని చేసుకొని జీవించే బదులు పశుపక్ష్యాదులలో ఏ పశువుగానో పుట్టిన మనసుకి బాధే ఉండేదికాదమ్మా" మరి అటువంటప్పుడు నాకీ మానవ జన్మ ఎందుకిచ్చావమ్మా, నాకీ చదువు, సంస్కారం ఎందుకు నేర్పారమ్మా?" ఆవేశంతో ఊగిపోసాగింది విజయ

"అమ్మా విజయా! నీ మనసులో బాధ అర్థం చేసుకోలేని తల్లిని అనుకున్నావమ్మా? నీ బాధ తెలిసినా ఆడపిల్ల తల్లిగా నోరు మెదపలేకపోయానమ్మా?" అన్నారు కళ్ళల్లో నీళ్ళు నిండుతుంటే వనజమ్మగారు


"వనజా! చూసావటే అమ్మాయి ఎంత తెలివైనదో? వ్యక్తిత్వంలేని పెళ్ళికొడుకులను అమ్మాయికి తోడుగా తేవాలని చూస్తే నలుగురికి ఉపాధి కల్పించే సంస్థని పెట్టి తనకి గొప్ప తోడుని ఎన్నుకొంది ఇది నలుగురు హర్షించలేక పోవచ్చు కాని ఆడపిల్ల తండ్రిగా చిన్న సలహా నాలాంటి తండ్రులకు ఇవ్వాలనుకుంటున్నానోయ్!

ఇంట్లోదంతా ఊడ్చి ఒక బడుద్దాయిని కూతురికి భర్తగా తీసుకురావాలని ప్రయత్నించినా కూడ వివాహం కుదరక కన్యగా మిగిలిపోయిన ఆడపిల్లలు ఉన్నారు వాళ్ళని చూస్తూ బాధకు లోనై కృంగిపోతున్న తల్లిదండ్రులు ఉన్నారు కాని ఆ తల్లిదండ్రులు కృంగిపోవడం కాదు ముందు వాళ్లు చేయవలసినది ఆడపిల్లలకు మనోధైర్యం కలిగించి ముందు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేటట్లు చూడాలి నేడు అన్ని రంగాల్లో అడుగుపెడుతున్న ఆడపిల్లలు బంగారుబాటను వాళ్లే ఏర్పరుచుకోవాలి! అప్పుడే వివాహం అన్న పదానికి అర్థం ఏమిటో, అది ఎంత పవిత్రమైనదో మగవాడు తెలుసుకుంటాడు పెళ్ళి చూపులన్నా, వివాహం అన్నా కాసేపు ఆలోచించి యువకులు ముందుకు అడుగువేస్తారు అలా ఆలోచన లేకుండా రోజుకో గడప పెళ్ళి చూపుల పేరుతో ఎక్కి వేషాలు వేసే పెళ్ళికొడుకులను చూసి అమ్మాయిలు బాధపడకుండా మన విజయలాగ ఎదురించి విజయం సాధించాలోయ్!" ఆవేశంతో, ఆనందంతో ఊగిపోసాగారు ప్రసాదరావుగారు

"అక్కా! ఆల్‌జీబ్రాలో 100% వచ్చింది క్లాసుకి నేనే ఫస్ట్! గుండె గాభరా అనుకున్నాను కాని నువ్వు చెప్పినాక చాల ఈజీ అనిపించాయి" సంతోషంతో క్వశ్చన్ పేపరు విజయ చేతికిచ్చింది అప్పుడే స్కూలు నుండి వచ్చిన లలిత

చేటలో బియ్యం ఏరడం మరిచిపోయి ఇద్దరి కూతుళ్ల వంక విప్పారిన నేత్రాలతో చూడసాగారు వనజమ్మగారు

## డింపుల్ నమ్మకం



చిత్రరంగంలో డింపుల్ కపాడియా చాలా విశ్వాసపాత్రురాలిగా వుంటుందట ఆమె విజయమే ఆమెలో విశ్వాసాన్ని కలుగజేస్తాయంటుంటారు పరిశ్రమలోని వాళ్లు సునీల్‌దత్ నిర్మించే 'ఏ ఆగ్ కబ్ బుఝేగి' చిత్రం కోసం డింపుల్ తనిచ్చిన మాట ప్రకారం 10 రోజులు విరామం లేకుండా పని చేసిందట

ఎన్నికలలోపే ఈ చిత్రాన్ని పూర్తి చేయాలన్న సంకల్పంతో సునీల్ ఆమెకు షూటింగ్ తేదీలు యిచ్చాడట ఆ ప్రకారమే ఆమె షూటింగ్‌లలో పాల్గొంటుందట. ఈ విధంగా తేదీ లివ్వకపోతే నటీనటులు సరిగా షూటింగ్‌లకు రారేమోనని భయమట వాళ్ల మీద నమ్మకం లేకనే తేదీలు యిచ్చేస్తుంటారు నిర్మాతలు కాని డింపుల్ మాత్రం ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా యిచ్చిన తేదీల్లో ఖచ్చితంగా షూటింగ్ కార్యక్రమాలకి హాజరై పోతుంటుంది అందుకే విశ్వాసపాత్రురాలంటారు అందరూ డింపుల్‌ను ఆ మాత్రం నమ్మకం లేకపోతే మనుగడే అసాధ్యమేమో! కాదు మరి! సినిమా ఫీల్డె అంత!